జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, జూలై 4, 2026 పేజీలు : 7







## మంత్రి జూపల్లి మాటలు తప్పని నిరూపించాలి

-లేదా కేటీఆర్,హరీశ్ రావ్ రాజీనామా చేయాలి -ఎంపీ డాక్టర్.మల్లు రవి డిమాండ్



### ముఖ్యమంత్రి మిడ్జిల్ పర్యటనకు
# ముమ్మర ఏర్పాట్లు

- హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభా వేదిక వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా..
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



**మిడ్జిల్ / మహబూబ్‌నగర్, జూలై 3**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం (జూలై 4) మిడ్జిల్ మండలంలో నిర్వహించనున్న పర్యటనకు జిల్లా యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం మిడ్జిల్‌లో పర్యటించి హెలిప్యాడ్, విగ్రహాల నిర్మాణ పనులు, బహిరంగ సభా ప్రాంగణం తదితర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా హెలిప్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,

### ముఖ్యమంత్రి పర్యటనకు
# ఏర్పాట్లు పూర్తి

-అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు
-ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ : జులై 03 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఉర్కొండపేటశ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసిందని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు.ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

## నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

హౌసింగ్, సెర్ప్, పీఆర్ శాఖల అధికారులతో సమీక్ష జరిపిన జిల్లా కలెక్టర్.



## రైతు బ్రతుకులకు దిక్కెవరు?



-ప్రజల సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు సవాలు విసురుకుంటున్న రాజకీయ ప్రజాప్రతినిధులు
-ప్రజలకు కూడు గూడు నీడ ఉండాలని ఆలోచన సోది లేని ప్రజాప్రతినిధులు
-నిరుద్యోగులను రైతులను ఆదుకుంటారు అనే భరోసా ఎక్కడ
-ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మా బతుకులు మారవు అని గ్రామాలలో ప్రజల ఆవేదనలను వ్యక్తం

## ముఖ్యమంత్రి మిడ్జిల్ పర్యటనకు

# ముమ్మర ఏర్పాట్లు

మాజీ జడ్పీ చైర్మన్ దివంగత ధ్యాప గోపాల్ రెడ్డి విగ్రహాల నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి ఈ విగ్రహాలను ఆవిష్కరించనున్న నేపథ్యంలో నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి బహిరంగ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, వేదిక ఏర్పాటు, సీటింగ్, బారికేడ్లు, ప్రజల ప్రవేశ మార్గాలు, వాహనాల పార్కింగ్‌ను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. సభా ప్రాంగణంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి వీఐపీ వాహనాల ప్రవేశం, ప్రజల రాకపోకలు, పార్కింగ్ ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు గ్రీన్‌రూములు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

సౌండ్ సిస్టమ్‌ను సక్రమంగా నిర్వహించాలని సమాచార శాఖ అధికారులకు, సభా ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని, ఆర్టీసీ అధికారులు తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేసి సభకు హాజరయ్యే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్లు–భవనాలు, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో నవీన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.శుక్రవారం ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులు,ఇంటెలిజెన్స్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్ని పరిశీలించారు.హెలిప్యాడ్, ఆలయ ప్రాంగణం,ముఖ్యమంత్రి సభా వేదిక, ప్రజల రాకపోకల మార్గాలు,వాహనాల పార్కింగ్ స్థలాలు,కాన్వాయ్ మార్గం,భద్రతా పాయింట్లను స్వయంగా తనిఖీచేసి అధికారులకు పలు కీలక సూచనలు చేసి ముఖ్యమంత్రి భద్రతా విభాగం ఆధ్వర్యంలో అడ్వాన్స్ సెక్యూరిటీ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని శాఖల వారీగా సమీక్షించి ముఖ్యమంత్రి ప్రయాణ మార్గం నుంచి కార్యక్రమం ముగిసే వరకు అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ,వాహనాల పార్కింగ్,ప్రజల ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు,అత్యవసర సేవలు, వైద్య బృందాల మోహరింపు,అగ్నిమాపక,విద్యుత్ సరఫరా,తాగునీరు,పారిశుద్ధ్యం,కమ్యూనికేషన్ వ్యవస్థ,ప్రజా రద్దీ నియంత్రణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన శాఖలకు బాధ్యతలు అప్పగించి,భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని,ప్రతి అధికారి తమ బాధ్యతలను పూర్తి స్థాయిలోనిర్వర్తించాలని,శాఖల మధ్య సమన్వయంఅత్యంత కీలకమని,చిన్నచిన్న అంశాల్ని కూడా విస్మరించకుండా పర్యవేక్షించాలని అన్నారు.ఎస్పీడాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూముఖ్యమంత్రి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ బందోబస్తు చర్యలు చేపట్టామని,కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో పటిష్ట భద్రత కల్పించడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలు సిద్ధంచేశామని,ప్రజలకు సౌకర్యం కోసం ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రత్యేక పోలీసు బృందాల్ని మోహరించామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అరుణా రెడ్డి, దేవ సహాయం,కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,పోలీసు అధికారులు, అగ్నిమాపక,వైద్య ఆరోగ్య,విద్యుత్,పంచాయతీరాజ్,రోడ్లు–భవనాలు,ఆర్ అండ్ బీ,మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు,ఆలయ ఈవోతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

నారాయణపేట ప్రతినిధి జులై 03 (ప్రజా జ్యోతి)

శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో హౌసింగ్, డీఆర్డీఏ ( సెర్ప్), పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో ఇంకా 767 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉందన్నారు. ఇండ్లను ఎందుకు నిర్మించుకోలేక పోతున్నారో లబ్ధిదారులతో కారణం రాయించుకుని వాటిని రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు 5 లక్షలు ఇస్తున్నా, ఇంకా ఎందుకు నిర్మించుకోవడం లేదని ఆమె విస్మయం వ్యక్తం చేశారు. మండలాల వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, వివిధ దశల్లో ఉన్న ఇండ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ ఏఈ లకు ఇచ్చిన టార్గెట్ ను రెండు వారాల్లో పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో గుడిసెల లెక్కింపు సర్వే పూర్తి చేయాలన్నారు. గుడిసె ఉన్న ప్రతీ ఒక్కరు ఇందిరమ్మ ఇంటికి అర్హులు కాదని, గుడిసెలోనే వంట చేసుకుని జీవిస్తున్న వారికి ఇండ్లను మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. కొన్ని గ్రామాల్లో కొంతమంది సొంత ఇల్లు ఉన్నా.. పక్కన ఖాళీ స్థలంలో గుడిసె వేసుకుని ఉంటారని, అలాంటి వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయవద్దని తేల్చి చెప్పారు. రెండు వారాల తర్వాత మళ్ళీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో జిల్లాలో కొనసాగుతున్న పనుల గురించి చర్చించిన కలెక్టర్ గ్రామాలకు మంజూరైన వీ వో బిల్డింగ్ ల నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయని ఏ ఈ లను ప్రశ్నించారు. జిల్లాకు ఇది వరకే 39 వీ వో బిల్డింగ్ లు మంజూరు కాగా వాటిలో ఒక్క బిల్డింగ్ కూడా పూర్తి కాకపోవడం దురదృష్టకరం అని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మళ్ళీ 180 వీ వో బిల్డింగ్ లు మంజూరు అయ్యాయని, జిల్లాలోని అన్ని గ్రామాలలో వీ వో బిల్డింగ్ ల నిర్మాణాలను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఏఈల దినచర్య (డ్యూటీ చార్ట్) నివేదికను ఇవ్వాలని పీ ఆర్ ఈ ఈ అశోక్ కుమార్ కు ఆమె సూచించారు. అలాగే కొడంగల్ నియోజక వర్గ పరిధిలోని కోస్గి,మద్దూరు, గుండు మల్, కొత్త పల్లి మండలాలలో ఎంపీడీవోలు, ఏఈ లు వీ వో బిల్డింగ్ ల నిర్మాణానికి స్థల సేకరణ చేసి వెంటనే నిర్మాణాలను ప్రారంభింప చేయించాలని ఆదేశించారు. అన్ని గ్రామాలలో వీవో బిల్డింగ్ లు ఉండాలని ఆమె స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టి పూర్తి చేయించాలని పేమెంట్ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని, తప్పకుండా వస్తాయని ఆమె హామీ ఇచ్చారు. మహిళా సంఘాల సభ్యులకు మంజూరైన గిడ్డంగుల నిర్మాణాల గురించి అడిగి తెలుసుకొని వాటి నిర్మాణాలను వేగంగా చేపట్టాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులను కూలీల సంఖ్య పెంచి వేగంగా చేయించాలన్నారు. ఉపాధి హామీ పనులపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నెలకోసారి జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యుల సమావేశానికి ఎంపీడీవోలు తప్పని సరిగా హాజరు కావాలని, ఆ సమావేశాల ద్వారా సెర్ప్ కార్యకలాపాల గురించి తెలుస్తుందన్నారు.

సెర్ప్ వింగ్ కు సంబంధించి మండలాల వారీగా ఎస్ హెచ్ జి గ్రూపుల వివరాలు, బ్యాంకు లింకేజీ టార్గెట్లు, స్త్రీ నిధి రికవరీ, ఎన్ పీ ఏ, ఎంటర్ ప్రైజెస్, స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్, కిషోర బాలికల సంఘాల ఏర్పాటు, యూడీఐడీ సర్టిఫికెట్ల గురించి కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో డీ ఆర్డీ ఏ వెంకట్ రాములు, ఇన్ ఛార్జీ డీ ఎల్ పీ వో ఉదయ్ కుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవో లు, పీఆర్ ఏ ఈ లు, డీపీఎంలు, ఏ పీ వో లు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి మాటలు తప్పని నిరూపించాలి

నాగర్ కర్నూల్ : జులై 03 (ప్రజా జ్యోతి)

కేసీఆర్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులను ఆధారాలతో నిరూపిస్తామని లేదంటే రాజీనామా చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పినమాటలు అక్షర సత్యమని,తప్పని నిరూపించాలని లేదంటే కేటీఆర్,హరీశ్ రాజీనామాకు చేయాలని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ,కూచుకుళ్లరాజేష్ రెడ్డితో కలిసి శుక్రవారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ డా.మల్లు రవి మాట్లాడుతూ 8 లక్షల రూపాయల అప్పుచేశారని మంత్రి జూపల్లి సవాల్ విసిరితే కేటీఆర్ తెలంగాణ భవన్లో కూర్చివేసుకొని మంత్రి పదవికి రాజీనామా చేస్తానని చేసిన సవాల్ కు కేటీఆర్,హరీశ్ రావు సిద్ధమా అని ప్రశ్నించారు.ఇచ్చిన హామీ మేరకు6 వేల కోట్ల వడ్డీ కడుతూనే,మూసి నది ప్రక్షాళన,సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామని,ఆర్టీసీకినెలకు వేయి కోట్ల లాభం వస్తుంది,అదేవిదంగా ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు విడుదల చేస్తున్నామని,బీజేపీ అధికారంలోఉన్న రాష్ట్రాల్లో బి జె పి ప్రభుత్వాలు చేయని పనులు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయిని అన్నారు.కేటీఆర్,హరీశ్ రావు గత ఎన్నికల్లో 100 సీట్లు వస్తాయని చెప్పారని,లోకసభ ఎన్నికల్లో,ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ ఓటమి చవిచూసిందన్నారు.రేవంత్ రెడ్డి చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నారని,ఏ ఒక్కటి కూడ

అమలు చేయలేదని తప్పుడు ప్రచారం చేస్తూ ఉనికి కోసం బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.అసలు ఎమ్మెల్యే కాకుండానే హరీశ్ రావు మంత్రి అయ్యారని,తండ్రి కేసీఆర్ వల్ల కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని,కింది స్థాయి నుంచి రేవంత్ ప్రజల బలంతో జడ్పీటీసీ నుంచి సీఎం అయ్యారని అన్నారు.ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని అన్నారు.

# రైతు బ్రతుకులకు దిక్కెవరు?

**కొల్లాపూర్ జూలై 3 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం లో ఉన్న గ్రామాలలో వర్షం లేక ప్రజలు ఎదురుచూపులు మృగశిర కార్తిలో వరకు ప్రతి ఒక్క గ్రామంలో రైతులు సంబరాలు చేసుకొని మృగశిల కార్తిలో వర్షం పడుతుంది విత్తనాలు వేసుకుంటామని రైతులు గ్రామాలలో ఎదురుచూపులు. ఆ తర్వాత ఆరెద్దుల కార్తి వచ్చిన వర్షాలు లేక పొలాలు దుక్కి దిన్ని విత్తనాలు వేయడానికి కళ్ళల్లో వత్తులు వేసుకొని వర్షం కొరకు ప్రతి రైతు ఎదురుచూపు, పల్లెల్లో వర్షం లేక రైతుల అవస్థలు, పురుడు పోసిన పుడమి తల్లికి పచ్చని హారాన్ని మెడలో వేసి గునుగు పూలదండతో భూతల్లిని స్వాగతం ఇచ్చి మోతేడు గింజలతో గుడిసెను నింపి డొక్కలు ఎండిన ఎడ్లకు పచ్చని గడ్డి లేక తిప్పలు పడుతున్న రైతులకు. ఇలా గ్రామాలలో ప్రజల పరిస్థితి ఉండగా ఇంకొకపక్క ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులు నాయకులు రాజకీయ పార్టీల లీడర్లు ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుంటూ కాలం పబ్బం గడిపేస్తున్నారు. ప్రజల కు అందవలసిన సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు ముఖ్యపెడుతూ ప్రజలను చీకటి సామ్రాజ్యంలో వదిలేస్తున్న ప్రజాప్రతినిధులు. అనంతరం

కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాలలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్న విషయము ప్రజాప్రతినిధులకు తెలియదా. గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటే ఒక పక్కన ప్రతిపక్ష పార్టీ అధికారపక్ష పార్టీ రెండు పార్టీలు సవాలు విసురుకుంటున్నారు. ఇట్టి విషయాన్ని గ్రామాలలో ప్రజలు ఆలోచన చేయాలి ఎందుకంటే ప్రజా సమస్యలను పరిష్కరించలేని ప్రజా ప్రతినిధులు నాయకులు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులు సవాళ్లకు ప్రతి సవాళ్లకు మాటలు మాట్లాడుతున్నారు కానీ గ్రామాలలో ప్రజల సమస్యల పరిష్కారం చేతము అనే ఆలోచన సోదిలేని ప్రజాప్రతినిధులు. భారత రాజ్యాంగ బద్దంగా భారతీయ పౌరుడు ఓటు వేసి ప్రజాప్రతినిధిని ఎన్నుకుంటే ఈరోజు ఓటరు సమస్య పక్కనపెట్టి తన స్వార్థం కొరకు పాటుపడుతున్న ప్రజాప్రతినిధులు. గ్రామాలలో ప్రజలు ఆకలి తో అల్లాడుతుంటే ప్రజాప్రతినిధులు మాత్రం ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుంటున్నారు. ఇదేనా ప్రజాస్వామ్యంలో ఓటరు రాజ్యాంగశీ బద్దంగా ఎన్నుకుంటే ఓటర్లును తడి గుడ్డలతో గొంతులు కోస్తున్న రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు. అనంతరం గ్రామాలలో చెరువులలో నీళ్లు లేవు కుంటలలో నీళ్లు లేవు బావులలో నీళ్లు లేవు అన్ని ఎండిపోతున్న గ్రామాలలో కంటికి కనబడుతున్న పట్టించుకోని ప్రజా ప్రతినిధులు. అదేవిధంగా వ్యవసాయ పొలం సాగు చేయాలంటే నీళ్లు కావాలి కానీ వేసిన బోర్లు ఎండిపోతున్నాయి అని రైతులు బతుకుతెరువు మళ్లీ వలస బాటలో గ్రామ యువకులు ప్రజలు, తెలంగాణ రాష్ట్రం వస్తే మన బతుకులు మారుతాయి అని రాష్ట్ర ప్రజలు యువకులు మేధావులు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే, అనంతరం రాష్ట్రము వచ్చిన తర్వాత కూడా మళ్లీ రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు తడి గుడ్డలతో ప్రజల గొంతులు వస్తున్నారని ప్రజల ఆవేదన వ్యక్తం. తెలంగాణ రాష్ట్ర కావాలి అని మేధావులు ఆత్మ బలిదానాలు చేశారు విద్యార్థులు బలిదానాలు చేశారు సకల జనసమ్మె ద్వారా ఉద్యోగులు ప్రజలుమద్దతు తెలుపు తేనె తెలంగాణను ప్రకటించారు, అందరూ కలుసుకొని ఉద్యమిస్తేనే తెలంగాణ వచ్చింది, సాధించుకున్న తెలంగాణ ఎవరి పాలు అయినది ఎవరు ఏలుతున్నారు అని యువకుల ఆవేదనలు ప్రభుత్వానికి వ్యక్తం చేశారు, చదువుకున్న యువకులకు ఉద్యోగాలు ఉపాధి లేక వాళ్ళ మళ్లీ గ్రామాలలో వలస ఆలోచనలు, చదువులు బిఈడిలు డిగ్రీలు పెద్ద పెద్ద చదువులు చదివి పట్టాలు తీసుకొని ఉద్యోగాలు లేక ఉపాధి లేక చివరికి రోడ్డుమీద పిచ్చోడిలాగా తిరుగుతున్న పరిస్థితి ఉన్నది. మనకు స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా కూడు, గుడ్డ, నీడ. కొరకే ప్రతి పల్లెల్లో ప్రజలు కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూపులు. అనంతరం వాస్తవానికి స్వతంత్ర ఎవరికి వచ్చింది, ఉన్నంత శ్రీమంతులకే ఈ స్వతంత్రం కనబడుతుంది. బడుగు బలహీన వర్గాల ప్రజలకు మాత్రం ఇంకా చీకటి సామ్రాజ్యంలోనే జీవిస్తున్నామని ప్రజాప్రతినిధులకు ప్రజల ఆవేదనలు వ్యక్తం.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

## – తాటిపాములలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూలై 3 (ప్రజాజ్యోతి):

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాధా--రాజా గౌడ్, మాధవి--బాలచందర్ నాయుడు, గజ్జలయ్య లక్ష్మిలకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంట్లో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకుంటూ, గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎన్నిసార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. అద్దె ఇళ్లు, పాడుబడిన గుడిసెల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సొంతింటి కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూశామని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళు మంజూరై తమ సొంతింటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.



ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో తమ కలల ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేయడం జీవితంలో మరచిపోలేని ఘట్టమని చెప్పారు. తమకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# నీటిపారుదల పనులు వేగవంతం చేయాలి

## – నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమీక్ష

**వనపర్తి, జూలై 3 (ప్రజాజ్యోతి):**

నియోజకవర్గంలో సాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా నీటిపారుదల శాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, ఆయకట్టు విస్తరణ పనుల పురోగతిని సమీక్షించారు. డి–5, డి–8 కాలువల విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని, గొల్లపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన డీపీఆర్‌ను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. గోపాల్పేట రిజర్వాయర్ ప్రతిపాదనల పురోగతిని సమీక్షించడంతో పాటు బుద్ధారం స్టేజ్–2 ఆన్‌లైన్ రిజర్వాయర్ పనులపై అధికారులతో చర్చించారు. ఖిల్లా ఘణపురం మండలంలోని గణపసముద్రం రిజర్వాయర్ పనులు, పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్‌లో ప్రతిపాదిత రిజర్వాయర్, ఖాన్ చెరువు అభివృద్ధి పనులను



వేగవంతం చేయాలని ఆదేశించారు. రేవల్లి మండలం తలుపునూరు, తలుపునూరు తండాల్లో 2,000 ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళిక, ఏదుల--అనంతపూర్ గ్రామాల ఆయకట్టు విస్తరణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. భీమా కెనాల్ విస్తరణ, కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో మిగిలిన పనులు, బుద్ధారం రైట్ కెనాల్ ఆయకట్టు స్థిరీకరణ, మహబూపాల సముద్రం రిజర్వాయర్ సుందరీకరణ పనులపై కూడా అధికారులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల పనులను దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో సీఈ, ఎస్‌ఈ, ఈఈ, డీఈఈ, ఏఈలు తదితర నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సవాళ్లు ప్రతి సవాలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వ పెద్దలు దృష్టి పెడితే మంచిది.

## సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్.

కొల్లాపూర్ జూలై 3 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం మునిసిపల్ పట్టణ పరిధిలో సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ నివాసంలో ప్రజా జ్యోతి పత్రిక తో ముఖాముఖి.కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాలలో ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రజాప్రతినిధులే ఒకరిపై ఒకరు సవాలు విసురుకుంటూ ఎవరి గొప్ప వాళ్ళు చెప్పుకుంటున్నారు తప్ప, ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నుకోబడ్డ ప్రజా నాయకులు ప్రజల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాల్సిన విషయన్ని మరిచిపోయిన ప్రజాప్రతినిధులు. ఇట్టి విషయం పైన సిపిఐ పార్టీ ప్రజల ప్రక్షాన నిలబడి తీవ్రంగా ఖండిస్తున్నాం.

రాష్ట్రంలో ఒకపక్క ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు సమస్యలతో సతమతమవుతుంటే వాటిని పరిష్కరించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ప్రతిపక్ష పార్టీలు సవాళ్లు ప్రతి సవాళ్లు చేస్తూల్లో అనవసరమైన ఒక అలజడి వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి అని సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ తీవ్రంగా విమర్శించారు నేడు ఇక్కడ జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి సమస్యల నుండి సమాజ దృష్టి మళ్లించడానికి ఇలాంటి డ్రామాలాడతారని ఆయన విమర్శించారు ఒకపక్క బాధ్యత కలిగిన రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మరోపక్క అంతే బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఇలా వీధి పోరాటాలకు దిగడం రాజకీయ విలువలను దిగదారుస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు నిజానికి ఎవరేం తప్పులు చేశారో ఎవరు అవినీతికి పాల్పడ్డారో అనే విషయం నిజంగా మీకు రుజువు చేయాలనుకుంటే ఈ మొత్తం వివరాలపైన సిట్టింగ్ హైకోర్టు జడ్జితో ఒక విచారణ కమిటీ వేయండి ఇలా టీవీల ముందు ప్రజల ముందు తొడలు కొట్టుకొని రాజకీయ మైలేజ్ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం రాజకీయ విలువలను దెబ్బతీస్తుంది రాష్ట్రంలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికే మొక్కల వద్ద పైసలు పడక తెచ్చుకున్న అప్పుల వాళ్ళు ఇబ్బంది పెడుతుంటే ఎంతో ఇబ్బందులు గురవుతున్నారు నిరుద్యోగులు ఉద్యోగుల కోసం కోటి కండ్లతో ఎదురుచూస్తున్నారు వ్యవసాయ కార్మికులు కార్మికులు మహిళలు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ సమస్యలపై దృష్టి పెట్టకుండా రోజు ప్రచారంలో ఉండాలని అటువంటి వైఖరి ద్వారా ఎలాంటి ప్రకటనలు చేసి అనవసరమైన హంగామాన్ని సృష్టించిన స్వస్తి పలికి ఇక పైన అయినా రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు ప్రజా పాలనపై దృష్టి పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం వైపు ముందుకెళ్లాలని ప్రతిపక్ష పార్టీ కూడా ఆరోగ్యకరమైన రాజకీయ విమర్శల ద్వారా ప్రభుత్వం విఫలమైన అంశాలను ఎత్తిచూపేలా నడుచుకుంటే రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని ఇరు పార్టీల రాష్ట్ర అధినేతలు ప్రభుత్వ అధినేతలు దీనిపై దృష్టి పెట్టాలని లేకపోతే ప్రజాక్షేత్రంలో మీరే దోషులుగా నిలబడతారని ఫయాజ్ హెచ్చరించారు. కార్యక్రమంలో. సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ మండల కార్యవర్గ సభ్యులు జంగం శివుడు పాల్గొన్నారు.



# వెంకట్రాంనగర్‌లో వైభవంగా శ్రీ సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



**వడ్డేపల్లి జూలై 03(ప్రజా జ్యోతి):**

వడ్డేపల్లి మండలం వెంకట్రాంనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ అమ్మవారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శు క్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు గౌడ్,మాజీ సర్పంచ్ గొంగల్ల ఆంజనేయులు,నరసింహ గౌడ్,పెద్ద సవారి లక్ష్మన్న,లింగన్న,రామకృష్ణ,బి.కృష్ణ,గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేట జిల్లా డిపిఆర్ఓ దేశ రాజధానిలో మీడియా సదస్సుకు ఎండి రషీద్



**నారాయణపేట ప్రతినిధి జూలై 03 (ప్రజా జ్యోతి)**




నారాయణపేట జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ వో) ఎం ఏ రషీద్ ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన మీడియా కమ్యూనికేషన్ అధికారుల జాతీయ సదస్సుకు హాజరయ్యారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలోని ×××ణజువీలో జరిగిన ఈ సదస్సులో మీడియా నిర్వహణ, ప్రజా కమ్యూనికేషన్, ఎన్నికల సమాచార ప్రచారంపై సాంకేతిక సెషన్లలో ఆయన పాల్గొన్నారు. ఈ జాతీయ సదస్సుకు తెలంగాణ నుంచి ఎంపికైన అధికారులలో రషీద్ ఒకరు.

# జమ్ములమ్మ--పరశురామ స్వామి దేవస్థాన హుండీ ఆదాయం రూ.20.29 లక్షలు

గద్వాల జూలై 3(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని జమ్మిచేడు గ్రామంలో ఉన్న శ్రీ జమ్ములమ్మ--పరశురామ స్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకురాలు వెంకటేశ్వరి,ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్,యూనియన్ బ్యాంకు మేనేజర్,బ్యాంకు సిబ్బంది,గ్రామ పెద్దలు,గ్రామస్తులు, ఆలయ సిబ్బంది,భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు.గత మూడు నెలలు (100 రోజులు) కాలానికి సంబంధించిన హుండీ ఆదాయం మొత్తం రూ.20,29,500 (అక్షరాల ఇరవై లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు) వచ్చినట్లు అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపులో బంగారం,వెండి కానుకలు ఏవీ లభించలేదని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్ వెల్లడించారు.



# ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లే లక్ష్యం

- ఎన్రోల్మెంట్ పెంపుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి
- ఎఫ్ఆర్ఎస్, యూడైస్, మౌలిక వసతుల్లో అలసత్వం వద్దు
- విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు



**వనపర్తి ప్రతినిధి, జూలై 3 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే విద్యాశాఖ ముందున్న ప్రధాన సవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పన, ఎఫ్ఆర్ఎస్ హాజరు, యూడైస్ నమోదు వంటి అంశాల్లో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. లక్ష్యాల సాధనలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ తగ్గకుండా గ్రామాల వారీగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును నిబంధనల ప్రకారం ప్రతిరోజూ నిర్వహించాలని, దీనిపై ఎంఈఓలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన గ్యాస్ కనెక్షన్లను తప్పనిసరిగా వినియోగించాలని, కట్టెల పొయ్యిలపై వంట చేస్తున్నట్లు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూడైస్ పోర్టల్‌లో అన్ని వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసి, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలురు, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు లేని పాఠశాలల నుంచి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. అవసరమైన చోట పనులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో ప్రత్యేక శిక్షణ నిర్వహించాలని, అభ్యాస సామర్థ్యాన్ని పెంచే అధ్యయన సామగ్రిని సిద్ధం చేయాలని సూచించారు. గత ఏడాది గణితానికి రూపొందించిన ప్రత్యేక పుస్తకం తరహాలో ఈ ఏడాది సైన్స్, ఇంగ్లిష్‌కు కూడా ప్రత్యేక పుస్తకాలు రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

- కార్పొరేట్ స్కూళ్లపై సమగ్ర విచారణకు డిమాండ్
- బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్



**వనపర్తి, జూలై 3 (ప్రజాజ్యోతి):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ, రాక్‌వుడ్, ఢిల్లీ వరల్డ్ స్కూల్ తదితర విద్యాసంస్థలు ట్యూషన్ ఫీజులతో పాటు వివిధ పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు, ఇతర విద్యా సామగ్రిని ఆయా పాఠశాలల ద్వారానే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తూ, అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీంతో మధ్యతరగతి, పేద కుటుంబాల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఈ వ్యవహారాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత యంత్రాంగం నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల ఉల్లంఘనలను అరికట్టడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీ, పుస్తకాల బలవంతపు విక్రయాలు, ఇతర అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని గజరాజుల తిరుమలేష్ డిమాండ్ చేశారు.

# 'కాపాస్ కాంతి'తో పత్తి రైతులకు అధిక దిగుబడులు సాధ్యం

### ఎమ్మెల్యే విజయుడు




వడ్డేపల్లి జూలై 3(ప్రజా జ్యోతి):వడ్డేపల్లి మండల కేంద్రంలో పత్తి సాగులో ఉత్పాదకతను పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (కాపాస్ కాంతి) 2026--2031'కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ,ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అవలంబించడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న'కాపాస్ కాంతి'పథకాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్,క్లోజ్ స్పేసింగ్,ఇంటిగ్రేటెడ్ క్రాప్ మేనేజ్‌మెంట్ వంటి ఆధునిక పత్తి సాగు పద్ధతులను వివరించారు. శాస్త్రీయ విధానాలను అనుసరించడం ద్వారా పంట దిగుబడితో పాటు నాణ్యత కూడా మెరుగుపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేట చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భారీ విరాళం

- రూ. 1 లక్ష అందజేసిన ఆదిత్యపారశ్రీ గురువులు

**నారాయణపేట, ప్రతినిధి జూలై 3 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం, స్మృతివన అభివృద్ధి పనులకు భారీ మద్దతు లభించింది. అంబాత్ర్యా క్షేత్ర వ్యవస్థాపకులు పరమపూజ్య శ్రీ ఆదిత్యపారశ్రీ గురువులు ఈ ప్రాజెక్టుకు రూ. 1 లక్ష విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పరమపూజ్య గురువులను యోజనా సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీపాద మాట్లాడుతూ, ప్రాజెక్టు పురోగతిని, విగ్రహ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశ్యాలను గురువులకు వివరించారు. ఈ సందర్భంగా పరమపూజ్య గురువులు మాట్లాడుతూ, "భారతీయ సంస్కృతిని, చరిత్ర స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు నారాయణపేటలో స్మృతివనం నిర్మించడం అభినందనీయం. దేశానికే ఆదర్శంగా నిలిచే ఈ మహత్తర యజ్ఞానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు తొలి విడతగా రూ. 1,00,000 ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యోజనా సంఘం గౌరవాధ్యక్షులు కురుమన్న, అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పల్లా రఘు, మహాదేవ్, నవీన్, గోపీకృష్ణ, జిత్తూ పటేల్, అప్పి, బాలరాజు, బీజేపీ లీగల్ సెల్ సీనియర్ నాయకులు రఘువీర్ యాదవ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు సాయి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర డీజీపీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ,ఎస్పీ డాక్టర్ వినీత్

### సమర్థవంతమైన పోలీసింగ్, క్రమశిక్షణ, ప్రజలకు జవాబుదారీతనం పెంపుపై డీజీపీ దిశానిర్దేశం



నారాయణపేట: తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో సమర్థవంతమైన పోలీసింగ్ ప్రమాణాల అమలు, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం, పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ, జవాబుదారీతనం పెంపు లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ పోలీసు అధికారులు ప్రజలకు మరింత నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతాయుత వైఖరి పాటించాలని, పాత విధానాలను వదిలి ఆధునిక పోలీసింగ్‌కు అనుగుణంగా మారాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, భరోసా కేంద్రాలు, షీ టీమ్స్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నేరాల నియంత్రణలో సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తూ ప్రజలకు సత్వర సేవలు అందించాలని పేర్కొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తో పాటు జిల్లాలోని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు మహేష్ , నల్లపు లింగయ్య, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# పోలీస్ జాగిలాలు నేరాల ఛేదనలో అత్యంత కీలకం

**-ఎస్పీ డాక్టర్ వినీత్**
**-జాగిలాల సంరక్షణ, శిక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు**
**-.పత్తి బజార్‌లోని జిల్లా పోలీస్ డాగ్ కెన్నెల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**
**-ఆరోగ్యం, ఆహారం, పరిశుభ్రత, శిక్షణపై అధికారులకు కీలక సూచనలు**
**-నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్‌లతో డ్రగ్స్ నిర్మూలనపై తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశం**





**నారాయణపేట ప్రతినిధి జూలై 03 (ప్రజా జ్యోతి)**
జిల్లా కేంద్రంలోని పత్తి బజార్‌లో ఉన్న జిల్లా పోలీస్ డాగ్ కెన్నెల్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు శాఖలో నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, మాదక ద్రవ్యాల నియంత్రణ, అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ వంటి కీలక విధుల్లో సేవలందిస్తున్న పోలీస్ జాగిలాల నిర్వహణ, సంరక్షణ, శిక్షణ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కెన్నెల్‌లో ఉన్న నాలుగు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలు రూప (ఎక్స్‌ప్లోజివ్), రుద్ర (ట్రాకర్), విక్కీ (నార్కోటిక్స్), లక్కీ (ఎక్స్‌ప్లోజివ్) జాగిలాల ఆరోగ్య పరిస్థితి, ఆహార నిర్వహణ, వసతి, పరిశుభ్రత, శిక్షణ కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు.జాగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రతి గది వద్ద ఆయా జాగిలాల పేరు, ప్రత్యేక నైపుణ్యం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సాధించిన విజయాలు, అవార్డులు, సేవల వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల జాగిలాల సేవలపై అవగాహన పెరగడంతో పాటు వాటి పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ జాగిలాలు పోలీసు శాఖకు అమూల్యమైన ఆస్తి అని అన్నారు. హత్యలు, దొంగతనాలు, పేలుడు పదార్థాల గుర్తింపు, నార్కోటిక్స్ కేసులు, అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ వంటి క్లిష్టమైన కేసుల్లో జాగిలాలు కీలక పాత్ర పోషిస్తూ నేరాల ఛేదనను వేగవంతం చేస్తున్నాయని తెలిపారు.
జాగిలాలకు ప్రతిరోజూ నిర్దేశించిన డైట్ చార్ట్ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, శుభ్రమైన తాగునీరు, విశ్రాంతి, సమయానికి వైద్య పరీక్షలు, అవసరమైన టీకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం, ప్రత్యేక శిక్షణ నిర్వహించడం ద్వారా వాటి సామర్థ్యం మరింత పెరుగుతుందని చెప్పారు.
డాగ్ కెన్నెల్‌లో పరిశుభ్రమైన వాతావరణం ఎల్లప్పుడూ కొనసాగించాలని, జాగిలాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్‌లను మరింత సమర్థవంతంగా వినియోగించాలని, గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలపై తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు.
పోలీస్ జాగిలాల పనితీరు ఎంత మెరుగ్గా ఉంటే నేరాల ఛేదన అంత వేగవంతంగా జరుగుతుందని, ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అధికారులు జాగిలాల సంరక్షణ, శిక్షణ, ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ తనిఖీలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ భాస్కర్, ఎస్‌బీ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, ఆర్ఎస్ఐ శివ శంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ డాగ్ కెన్నెల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడమే కాదు వాటిని పెరిగే వరకు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

## బాలికల బంగారు భవిష్యత్తుకు ఆర్జేడీ సోమిరెడ్డి బాసట

**- దాతృత్వంతో కేజీబీవీకి రూ.లక్ష విలువైన పరికరాలు..**
**- నీట్, ఎంసెట్ లక్ష్యంగా ముందుకు సాగాలని విద్యార్థినులకు ప్రేరణ**



**మహబూబ్‌నగర్, జూలై 3 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న నిరుపేద బాలికలు ఉన్నత విద్యతో జీవితాలను మార్చుకోవాలన్న సంకల్పంతో హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. విద్యార్థినుల సంక్షేమాన్ని తన బాధ్యతగా భావిస్తూ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా సుమారు రూ.1 లక్ష విలువైన ఆధునిక పరికరాలను మహబూబ్‌నగర్ అర్బన్ కేజీబీవీకి అందజేసి బాలికల పట్ల తన దాతృత్వాన్ని చాటారు. శుక్రవారం మహబూబ్‌నగర్ అర్బన్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి, జీసీడీవో అస్త్రఖాద్రి సమక్షంలో ఎస్‌వీఎస్ ఆసుపత్రి సంస్థ తమ సీఎస్ఆర్ నిధులతో అందించిన మూడు 25 లీటర్ల గీజర్లు, 15 కిలోల సామర్థ్యం గల రోటీ మేకింగ్ మిషన్, 16 కిలోల స్టీల్ కుక్కర్, 20 లీటర్ల సామర్థ్యం గల ఎనిమిది కూల్ వాటర్ బాటిళ్లను కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ కేజీబీవీలు కేవలం పాఠశాలలు మాత్రమే కాకుండా పేద కుటుంబాల బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన విద్యా కేంద్రాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత వసతి, పోషకాహారం, డిజిటల్ విద్య, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి అవకాశాలను పూర్తిగా వినియోగించుకుని ప్రతి విద్యార్థిని నీట్, ఎంసెట్, జేఈఈ వంటి పరీక్షల్లో ప్రతిభ కనబర్చి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల బాలికలు తమ ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించిన ఆయన, ఒక బాలిక ఉన్నత విద్యను అభ్యసిస్తే ఒక కుటుంబమే కాదు భావితరాల భవిష్యత్తు మారుతుందని అన్నారు. అందుకే బాలికల విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరిస్తున్న ఎస్‌వీఎస్ సంస్థను ఆయన అభినందిస్తూ, మరిన్ని సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలకు తోడ్పాటు అందించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమయపాలన అలవర్చుకుని పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి ప్రత్యేక చొరవతో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు అందుబాటులోకి రావడంతో కేజీబీవీ అధికారులు, ఉపాధ్యాయులు ఆయనకు శాలువాతో ఘన సత్కారం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధికారులు విద్యార్థినులతో మమేకమై వారి విద్యాభ్యాసం, వసతి సౌకర్యాలు, పోటీ పరీక్షల సన్నద్ధతపై ఆరా తీసి మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎస్‌వీఎస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## దోస్త్ అడ్మిషన్లకు నేడే చివరి అవకాశం

**- ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సాయంత్రం 5 గంటలలోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి**

**మహబూబ్‌నగర్, జూలై 3 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ద్వారా ప్రవేశాలకు జూలై 4 (శనివారం) చివరి తేదీ అని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ తెలిపారు. ఇప్పటికే దోస్త్ మొదటి, రెండో, మూడో విడతల్లో ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలను ఎంపిక చేసుకుని సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థినులందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జూలై 4న సాయంత్రం 5 గంటలలోపు కళాశాలకు హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు.గడువు ముగిసిన తర్వాత ప్రవేశాలకు అవకాశం ఉండకపోవచ్చని పేర్కొంటూ, అర్హులైన విద్యార్థినులు చివరి తేదీని సద్వినియోగం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ అడ్మిషన్‌ను పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు.

## సంగినేనిపల్లిలో పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల నిర్మాణానికి భూమి పూజ



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలోని పోచమ్మ గుడి, పెద్దమ్మ గుడి నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పళ్ల జయంతి వేణుమాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య భూమి పూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామాభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి గ్రామస్తులందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడుత శిరీష, సత్యనారాయణ గౌడ్, సుదర్శన్ రెడ్డి, జయ భాస్కర్ రెడ్డి, మీసాల మోహన్, ఈద ధనుంజయుడు, జానయ్య, బొజ్జన్న, గోవర్ధన్, తుల కురుమయ్య, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు.

## యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలి

**సర్పంచ్ తలసాని కృష్ణ రెడ్డి**

**కల్వకుర్తి, జులై 3 (ప్రజా జ్యోతి):**
యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలని సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మార్చాల గ్రామంలో పాత కాటన్ మిల్ దగ్గర కంకల రామకృష్ణ, శ్రీ మల్లికార్జున ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటన్ మిల్ జనరల్ మేనేజర్ ఎస్.కె సీనా, రవీందర్ బాబు,మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, లింగం, నరేష్ గౌడ్, శ్రీశైలం, వార్డు సభ్యులు కిషోర్, పర్వత రెడ్డి, మల్లేష్, బాలరాజ్, యాదయ్య, జంగయ్య గౌడ్, జంగమయ్య, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు



# పుల్గర్ చర్లలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు నాగర్ల రఘునాథ్ రెడ్డి

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకుడు నాగర్ల రఘునాథ్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.తీవ్రమైన అనారోగ్యం, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, ప్రకృతి విపత్తుల వంటి అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల వైద్య చికిత్స కోసం లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించడంతో అనేక కుటుంబాలకు ఈ పథకం కొత్త ఆశలను నింపుతోందని పేర్కొన్నారు. పేద ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం తోడుగా ఉంటూ వారి జీవితాల్లో వెలుగు నింపుతోందని, ముఖ్యమంత్రి సహాయనిధి కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా ఆపదలో ఉన్న కుటుంబాలకు మానసిక ధైర్యాన్ని కూడా అందిస్తోందన్నారు. ప్రభుత్వం ఉంది. మేము ఒంటరివాళ్లు కాదు అనే నమ్మకాన్ని ఈ పథకం కల్పిస్తోందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన నలుగురు



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కలమూరి శాంతమ్మ భర్త తిరుమలయ్యకు రూ. 34,000, అలకుంట వెంకటేశ్వర్లుకు రూ. 18,000, కలమూరి గాలెన్నకు రూ. 41,000, హౌజకారి అనిల్ కుమార్‌కు రూ. 39,500 చొప్పున మంజూరైన చెక్కులను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పాలనలో భాగంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా ఈ పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం వేగంగా స్పందిస్తూ సహాయం అందించడం అభినందనీయమని నాగర్ల రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కక్షపూరితంగానే భద్రతను తొలగించారు

## బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు వట్టేపు కిషోర్

**కల్వకుర్తి,జులై 3( ప్రజా జ్యోతి):**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కక్షపూరితంగానే భద్రతను తొలగించారని బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు వట్టేపు కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ వారి కుటుంబానికి ప్రాణాలను రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి భద్రత కుదించడంపైన మరియు నిరంతరం ప్రజల పక్షాన , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపైన మీద , రైతుల పైన, విద్యాసంస్థలలో గురుకుల విద్యాలయాలలో టెండర్ల అవినీతి పైన , ఇలా రాష్ట్రంలో సమస్య ఏదైనా దానిపైన గట్టిగా ప్రభుత్వాని ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం చేసే అరాచకాలను ఎండగడుతూ ప్రజలకు తెలియజేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ మీద రాజకీయ కక్ష సాధింపులో భాగంగా గారి బులెట్ ప్రూఫ్ కార్ మరియు ప్రభుత్వ సిబ్బందిని తొలగించడం జరిగింది. నిన్న గురుకుల విద్యా సంస్థల మీద చర్చల పేరుతో సవాల్ విసిరిన మంత్రులకు ప్రతి సవాల్ గా చర్చ కు సిద్ధమని సవాల్ విసిరి చర్చకు వస్తుంటే పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది అదేవిధంగా ప్రవీణ్ సార్ సతీమణి అయిన లక్ష్మీ భాయ్ గారు అగ్రికల్చర్ డిపార్మెంట్లో గత 20



సంవత్సరాలుగా సేవలు చేస్తున్నటువంటి ఆమె పైన సంవత్సరం అయితే రిటైర్మెంట్ అయితది అని తెలిసి కూడా కావాలని లక్ష్మీబాయి ని వేరే డిపార్మెంట్ కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది.. ఇలా కుటుంబం మీద వ్యక్తిగతంగా కాకుండా దమ్ముంటే రాజకీయంగా ప్రవీణ్ సార్ తో ఎదుర్కోవాలి అని, ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్త , గురుకులాల ద్వారా లక్షలాదిమంది విద్యార్థులను విద్య ఒకే వైపు నడిపిస్తున్న ప్రవీణ్ సార్ పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలా చేయడం సబబు కాదు , ఇది ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపు చర్యగా భావిస్తూ , ఇలా కావాలి అని ఆర్ఎస్పి కుటుంబం మీద గాని కక్ష సాధింపు చర్యలు చేపడితే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పుట్టగతులు ఉండవు అని గారి జోలికి వస్తె రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో మండల దీ గారి పార్టీ నాయకులు ముత్యాల రమేష్ , వార్డు సభ్యులు నరేష్, రాజ సెల్ మండల కార్యదర్శి రామకృష్ణ, ఉప అధ్యక్షులు జోగు విష్ణు, యువ నాయకులు వట్టేపు గణేష్ , విష్ణు , క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఒలింపిక్స్‌లో పాల్గొనే స్థాయికి ఎదగాలి

## కల్వకుర్తి మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ షేక్

**కల్వకుర్తి,జులై 3 (ప్రజా జ్యోతి):**

ఈనెల 18వ తేదీన మెదక్ జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న 4వ తెలంగాణ రాష్ట్ర మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్--2026 కోసం నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అథ్లెటిక్స్ మైదానంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికల్లో జిల్లా నలుమూలల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుర్తి మున్సిపల్ కమీషనర్ శ్రీ మొహమ్మద్ షేక్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఒలింపిక్స్‌లో పాల్గొనే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలను త్వరగా సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల విద్యార్థులు, యువత క్రీడలను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని క్రమశిక్షణతో సాధన చేయాలని సూచించారు.అనంతరం ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మున్సిపల్ కమీషనర్ శ్రీ మొహమ్మద్ షేక్ ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో లింగసానిపల్లి వార్డు సభ్యుడు కావలి శేఖర్, కల్వకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం బాలు నాయక్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు భిక్షపతి, సంయుక్త కార్యదర్శి అంజయ్య, పీడీలు షంషీర్ అలీ, ప్రసాద్, బాలయ్య, పీఈటీలు రాజేందర్, మల్లయ్య, అంజి, లత, సుభాషిణి, నిర్మల, క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపతిముర్ము చేతుల మీదుగా పట్టా అందుకున్న మేకల రాకేష్

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**




మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మేకల రాకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం సెంట్రలీనవర్సిటీలో రిటైల్ మేనేజ్మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందర్ గ్రాడ్యుయేషన్ లో సెకండ్ ర్యాంకు సాధించడం జరిగింది. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో భారత దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా మేకల రాకేష్ డిగ్రీ పట్టా అందుకున్నారు. పలువురు గ్రామస్తులు రాకేష్ అభినందించారు.

# అగ్రవర్ణాల ఆధిపత్యానికి బీసీలు నిచ్చెనలా.?..

## కాంగ్రెస్ తీరుపై బీసీ సమాజ్ ఘాటు విమర్శలు

**మహబూబ్‌నగర్, జూలై 3 (ప్రజా జ్యోతి బ్యూరో)**

కాంగ్రెస్ పార్టీలో బీసీలను కేవలం ఓట్ల కోసం, పదవులకు అగ్రవర్ణ నాయకులను అందలమెక్కించే నిచ్చెనగా మాత్రమే ఉపయోగించుకుంటూ, అధికారంలో మాత్రం వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానిస్తున్నారని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల నియామకాలు, అలాగే మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అవమానకర వ్యవహారాలు బీసీల పట్ల పార్టీ అసలు వైఖరికి అద్దం పడుతున్నాయని అన్నారు. బీసీ వర్గానికి చెందిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కూడా సమాచారం ఇవ్వకుండా ట్రస్ట్ బోర్డు నియామకాలు జరపడం మంత్రి పదవినే అవమానించినట్లేనని మండిపడ్డారు. ఆధ్యాత్మిక సేవాభావం ఉన్న వారికి అవకాశాలు కల్పించాల్సిన చోట, అధికారానికి దగ్గరగా ఉన్న వారికి పదవులు కట్టబెట్టడం ప్రజలకు ఏ సందేశం ఇస్తోందని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌ను కూడా జిల్లా స్థాయి కార్యక్రమాల్లో పక్కన పెట్టడం, పార్టీ కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం, ఇతర పార్టీల నుంచి చేరికల కార్యక్రమాల్లోనూ ప్రాధాన్యం కల్పించకపోవడం బీసీ నాయకత్వాన్ని అణగదొక్కే ప్రయత్నమేనని ఆరోపించారు. "ఓట్లు మావి... పదవులు మీవా?" అనే ప్రశ్న ఇప్పుడు బీసీ సమాజంలో బలంగా వినిపిస్తోందని, ఎన్నికల సమయంలో బీసీలను గుర్తు చేసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పక్కనబెట్టే రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అగ్రవర్ణ నాయకులు పదవులు దక్కించుకోవడానికి బీసీల శక్తిని వినియోగించుకుని, అదే బీసీ నాయకులు ఎదిగే పరిస్థితి వచ్చినప్పుడు వారిని అడ్డుకోవడం కాంగ్రెస్‌లో ఆనవాయితీగా మారిందని విమర్శించారు. బీసీ నాయకత్వాన్ని అంగీకరించలేని వారు, బీసీల మద్దతు కోరే నైతిక హక్కును కూడా కోల్పోతారని హెచ్చరించారు.

చాలా ఏళ్ల తర్వాత మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్ష పదవి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకుడికి దక్కినా, దానిని కూడా కొందరు అగ్రవర్ణాల నేతలు జీర్ణించుకోలేక అడుగడుగునా అవమానకరంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ పరిణామాలను బీసీ సమాజం నిశితంగా గమనిస్తోందని సమయం వచ్చినప్పుడు "కర్రు కాల్చి వాతలు పెట్టడం తప్పదని" పేర్కొన్నారు. ఇకపై "ఓట్లు మావి... సీట్లు కూడా మావే" అనే నినాదంతో బీసీలు రాజకీయంగా స్వయం నాయకత్వాన్ని నిర్మించుకుంటారని, రానున్న ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించే దిశగా ఉద్యమిస్తామని మోడల శ్రీనివాస్ సాగర్ స్పష్టం చేశారు.



# అగ్రవర్ణాల ఆధిపత్యానికి బీసీలు నిచ్చెనలా.?..

## కాంగ్రెస్ తీరుపై బీసీ సమాజ్ ఘాటు విమర్శలు

**మహబూబ్‌నగర్, జూలై 3 (ప్రజా జ్యోతి బ్యూరో)**

కాంగ్రెస్ పార్టీలో బీసీలను కేవలం ఓట్ల కోసం, పదవులకు అగ్రవర్ణ నాయకులను అందలమెక్కించే నిచ్చెనగా మాత్రమే ఉపయోగించుకుంటూ, అధికారంలో మాత్రం వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానిస్తున్నారని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్ర వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల నియామకాలు, అలాగే మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అవమానకర వ్యవహారాలు బీసీల పట్ల పార్టీ అసలు వైఖరికి అద్దం పడుతున్నాయని అన్నారు. బీసీ వర్గానికి చెందిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కూడా సమాచారం ఇవ్వకుండా ట్రస్ట్ బోర్డు నియామకాలు జరపడం మంత్రి పదవినే అవమానించినట్లేనని మండిపడ్డారు. ఆధ్యాత్మిక సేవాభావం ఉన్న వారికి అవకాశాలు కల్పించాల్సిన చోట, అధికారానికి దగ్గరగా ఉన్న వారికి పదవులు కట్టబెట్టడం ప్రజలకు ఏ సందేశం ఇస్తోందని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌ను కూడా జిల్లా స్థాయి కార్యక్రమాల్లో పక్కన పెట్టడం, పార్టీ కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం, ఇతర పార్టీల నుంచి చేరికల కార్యక్రమాల్లోనూ ప్రాధాన్యం కల్పించకపోవడం బీసీ నాయకత్వాన్ని అణగదొక్కే ప్రయత్నమేనని ఆరోపించారు. "ఓట్లు మావి... పదవులు మీవా?" అనే ప్రశ్న ఇప్పుడు బీసీ సమాజంలో బలంగా వినిపిస్తోందని, ఎన్నికల



సమయంలో బీసీలను గుర్తు చేసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పక్కనబెట్టే రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని ఘాటుగా వ్యాఖ్యానించారు.

అగ్రవర్ణ నాయకులు పదవులు దక్కించుకోవడానికి బీసీల శక్తిని వినియోగించుకుని, అదే బీసీ నాయకులు ఎదిగే పరిస్థితి వచ్చినప్పుడు వారిని అడ్డుకోవడం కాంగ్రెస్‌లో ఆనవాయితీగా మారిందని విమర్శించారు. బీసీ నాయకత్వాన్ని అంగీకరించలేని వారు, బీసీల మద్దతు కోరే నైతిక హక్కును కూడా కోల్పోతారని హెచ్చరించారు.

చాలా ఏళ్ల తర్వాత మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్ష పదవి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకుడికి దక్కినా, దానిని కూడా కొందరు అగ్రవర్ణాల నేతలు జీర్ణించుకోలేక అడుగడుగునా అవమానకరంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ పరిణామాలను బీసీ సమాజం నిశితంగా గమనిస్తోందని సమయం వచ్చినప్పుడు "కర్రు కాల్చి వాతలు పెట్టడం తప్పదని" పేర్కొన్నారు. ఇకపై "ఓట్లు మావి... సీట్లు కూడా మావే" అనే నినాదంతో బీసీలు రాజకీయంగా స్వయం నాయకత్వాన్ని నిర్మించుకుంటారని, రానున్న ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించే దిశగా ఉద్యమిస్తామని మోడల శ్రీనివాస్ సాగర్ స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

## - 1,605 మంది పోలీసు సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు- ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూలై 3 (ప్రజా జ్యోతి బ్యూరో) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ మార్గాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు.

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సీఎం పర్యటన సజావుగా జరిగేలా ప్రతి అంశాన్ని పరిశీలించిన ఎస్పీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణ, ప్రజల రాకపోకలు, భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభకు వచ్చే బస్సులు, ఇతర వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ట్రాఫిక్, పార్కింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక:

కల్వకుర్తి వైపు నుంచి వచ్చే బస్సులను పార్కింగ్-2, 3 (రైస్ మిల్ వెనుక), కార్లు, ద్విచక్ర వాహనాలను పార్కింగ్-4, 5 (రైస్ మిల్ ముందు), వీఐపీ వాహనాలను పార్కింగ్-6 (సంత బజార్ సమీపంలో) నిలపాలని సూచించారు. జడ్చర్ల వైపు నుంచి వచ్చే బస్సులకు పార్కింగ్-1 (ఎంఆర్వో కార్యాలయం ఎదురుగా), కార్లు, ద్విచక్ర వాహనాలకు పార్కింగ్-8 (బాల్‌రెడ్డి కాంప్లెక్స్ ఎదురుగా), వీఐపీ వాహనాలకు పార్కింగ్-9 (సభా ప్రాంగణం వెనుక) కేటాయించారు.

తలకొండపల్లి, వెల్జాల ప్రాంతాల నుంచి వచ్చే అన్ని వాహనాలను పార్కింగ్-7 (వెల్జాల రోడ్డులోని పాత రైస్ మిల్ వెనుక)లో నిలపాలని సూచించారు. ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని, ప్రజలు



పోలీసులకు సహకరించాలని కోరారు.

పోలీసు సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక బ్రీఫింగ్:

మిడ్జిల్‌లోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్‌లో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ జానకి ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించారు. సీఎం పర్యటన ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగేలా అప్రమత్తంగా, సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు సభా ప్రాంగణం పరిసరాల్లో ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఎన్.బి. రత్నం, సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, గిరిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

1,605 మంది పోలీసు సిబ్బందితో భద్రత:

సీఎం పర్యటన కోసం మొత్తం 1,605 మంది పోలీసు సిబ్బందిని విధుల్లో నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వీరిలో 2 మంది ఎస్పీలు, 5 మంది అదనపు ఎస్పీలు, 13 మంది డీఎస్పీలు, 46 మంది సీఐలు, 90 మంది ఎస్సైలు, 410 మంది ఏఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్లు, 795 మంది కానిస్టేబుళ్లు, 235 మంది హోంగార్డులు ఉన్నట్లు వెల్లడించారు.
సీఎం పర్యటన విజయవంతం కావడానికి ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, విధుల్లో ఉన్న సిబ్బంది సూచనలను పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ జానకి విజ్ఞప్తి చేశారు.

# 10వ వార్డులో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఓ ఇంటిలో చెలరేగిన మంటలు

### తక్షణమే స్పందించి మంటలను అర్పించిన కౌన్సిలర్ షేక్ ఏజాస్...

**కల్వకుర్తి, జులై 3 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో శుక్రవారం అకస్మాత్తుగా విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఓ ఇంటిలో మంటలు చెలరేగాయి.విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ 10వ వార్డు స్థానిక కౌన్సిలర్ షేక్ ఏజాస్ తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.అగ్నిమాపక సిబ్బంది షాక్ సర్క్యూట్ కు గురైన ఇంటి వద్దకు చేరుకొని మంటలను ఆర్పారు.షాక్ సర్క్యూట్ చోటు చేసుకుందని సమాచారం అందించిన వెంటనే సకాలంలో స్పందించిన కౌన్సిలర్ షేక్ ఏజాస్ తో పాటు అగ్నిమాపక సిబ్బందికి 10వ వార్డు ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత -ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**-490 మందికి పైగా పోలీసులతో బందోబస్తు**
**-విధుల్లో అప్రమత్తత,క్రమశిక్షణ తప్పనిసరి**
**-ట్రాఫిక్,పార్కింగ్,రోప్,బీడీ టీంలతో సమన్వయం**
**-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

**నాగర్ కర్నూల్ :: జులై 03 (ప్రజా జ్యోతి)**



నాగర్ కర్నూల్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్‌శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దర్శనం కార్యక్రమం సందర్బంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకువచ్చిన అధికారులు, సిబ్బందికి ఊరుకొండ మండలం మాచర్లలోని పీవీ పంక్షన్ హాల్లో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్
పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తుపై దిశానిర్దేశం చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊరుకొండ ఆంజనేయ స్వామి దర్శనానికి వస్తున్న సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠినచర్య తప్పదని హెచ్చరించారు.బందోబస్తును 6 సెక్టార్లుగా విభజించడం జరిగిందని ఇందులో ఒక ఎస్పీ,ఒక అడిషనల్ ఎస్పీ,6 మంది డిఎస్పీలు,21 మంది సిఐలు,90 మంది ఎస్సైలు,ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్,133 కానిస్టేబుల్స్,239మహిళ హోంగార్డు,స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్ స్క్వాడ్/సెక్యూరిటీ వింగ్,మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 490 మందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. భద్రతా విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణ, సమయపాలన,అప్రమత్తత అత్యంత కీలకమని ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూనే భద్రత విషయంలో ఎలాంటి రాజీపడకూడదని ప్రతిఅధికారి,సిబ్బంది తమ బాధ్యతను గుర్తించి బృందంగా పనిచేస్తేనే కార్యక్రమం విజయవంతమవుతుందని,డ్యూటీలో నిర్లక్ష్యం,క్రమశిక్షణా బాధ్యతారాహిత్య ప్రవర్తన లేదా ఆదేశాలను ఉల్లంఘించినట్లు గుర్తించినా అధికారులపై,సిబ్బందిపై శాఖాపర కఠిన చర్యలు తప్పవని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా,విజయవంతమయ్యేలా అత్యంత బాధ్యతతో విధులు నిర్వహించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీవెంకటేశ్వర్లు, కల్వకుర్తి డిఎస్పీ వెంకట్ రెడ్డి,సీఐ భీమ్ కుమార్, ఉరుకొండ ఎస్సై రమాదేవి,సిబ్బంది పాల్గొన్నారు

## మధుర జ్ఞాపకాలకు వేదికైన మిత్రుడి వివాహం

చిన్నంబావి, జూలై 3 (ప్రజాజ్యోతి)
పాఠశాలలో ఏర్పడిన స్నేహబంధం కాలగమనంలోనూ చెదరదని దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010--11 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి క్లాస్మేట్స్ మరోసారి నిరూపించారు. తమ చిన్ననాటి మిత్రుడు సుధాకర్ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులు సుధాకర్--సాహితిని కలిసి ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు నిండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వినోద్, శివ, శ్రీకాంత్, ప్రేమ్, నిరంజన్, నరేష్, కిరణ్, రాఘవేందర్, మద్దిలేటి, అనిత, మంజుల, సునీత, శ్రీవాణి, గోవింద, శ్యామల తదితర క్లాస్మేట్స్ పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



